17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,29 ఫిబ్రవరి 2024

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతంచేయండి

– కార్పోరేషన్ కమిషనర్ వెంకటరావు ఆదేశం – సచివాలయాల్లో స్థల రిజిస్ట్రేషన్ల పరిశీలన

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో మంజూరు చేసిన ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు ఆదేశించారు. బుధవారం ఆయన స్థానిక గైగోలుపాడు, కరణం గారి జంక్షన్, ఎస్‌బిఐ కాలనీ ప్రాంతాల్లోని సచివాలయాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ల తీరును పర్యవేక్షించి ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మిగిలి ఉన్న రిజిస్ట్రేషన్‌లు, అందుబాటులో లేని లబ్ధిదారులను గుర్తించి ఆ రిజిస్ట్రేషన్లపై కూడా దృష్టి పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఒకటి రెండు రోజులలో అన్ని రిజిస్ట్రేషన్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తయ్యాక త్వరలోనే లబ్ధిదారులకు సంబంధిత పత్రాలు అందజేస్తామన్నారు. ఆయన వెంట ఆయా సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.ఏడిసి పర్యవేక్షణఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు బుధవారం పర్యవేక్షించారు. వైద్య నగర్, కృష్ణనగర్, బీసీ కాలనీ ప్రాంతాల్లోని సచివాలయాలను సందర్శించిన ఆయన అక్కడి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. రిజిస్ట్రేషన్లు జరుగుతున్న తీరును పరిశీలించారు. రిజిస్ట్రేషన్లు వేగవంతమయ్యేలా అక్కడి సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

ఫాంల్యాండ్ వెంచర్లు

కూల్చివేత

- సూర్య కథనంతో 'ఫాం ల్యాండ్' మోసానికి అధికారులు చెక్
- మట్టేవారి గోకులం ఫార్మ్స్ 'అక్రమ లేఅవుట్' పై ఉక్కుపాదం
- అక్రమ లేఅవుట్‌లో రాళ్ళ తొలగింపు
- గోకులంలో స్థలాలు కొనవద్దంటూ బ్యానర్ ప్రదర్శన
- యాజమాన్యానికి నోటీసులు జారీ
- వ్యవసాయ భూమి చుట్టూ ప్రహారీ నిర్మాణాలు తొలగించాలని ఆదేశాలు
- కరెంట్ నిలుపుదల చేయాలని ఎలక్ట్రికల్ ఎఇ, డిఇ లకు నోటీసులు
- కలెక్టర్ కృతికా శుక్లా తీవ్రంగా స్పందన..చర్యలు తీసుకోవాలని ఆదేశాలు

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

మట్టేవారి గోకులం ఫాం ల్యాండ్ పేరుతో మల్లిసాలలో కొనసాగిస్తున్న ప్లాటు దందాపై అధికారులు కన్నెర్ర చేశారు. ల్యాండ్ కన్వర్షన్ చేయకుండా, కుడా నుంచి అనుమతులు తీసుకోకుండా చేపట్టిన అక్రమ లేఅవుట్‌పై 'సూర్య'లో వచ్చిన కథనంపై కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశాలతో అధికారులు ఉక్కుపాదం మోపారు. అక్రమ లేఅవుట్‌లో అనధికారికంగా చుట్టూ నిర్మించిన ప్రహారీని కూల్చివేయాలని ఆదేశించారు. రోడ్లను ప్రొక్లయిన్‌తో తొలగించాలని యాజమాన్యానికి నోటీసులు జారీ చేసి, అక్రమ లేఅవుట్‌లోని ప్లాటింగ్ రాళ్ళు తొలగించారు. మల్లిసాల పంచాయితీ కార్యదర్శి, విఆర్‌వో లు హుటాహుటిన అధికారుల ఆదేశాలతో చర్యలు చేపట్టారు. అక్రమ లేఅవుట్ వద్ద 'ఈ లేఅవుట్ ఎటువంటి అనుమతులు పొందని అనధికార లేఅవుట్ అయి వున్నది. ఇందులో స్థలములు కొనుగోలు చేయరాదు' అంటూ మల్లిసాల గ్రామ పంచాయితీచే పలుచోట్ల ప్రదర్శన బ్యానర్లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏమాత్రం లెక్క చేయకుండా అక్రమార్కులు సాగిస్తున్న అక్రమ దందాకు పంచాయితీ, కుడా యంత్రాంగం చెక్ పెట్టింది. సూర్యలో వచ్చిన సంచలన కథనంపై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా స్పందించారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని సీరియస్‌గా ఆదేశించారు. దీనితో రాత్రికి రాత్రే అక్రమ లేఅవుట్‌లో అక్రమంగా ఏర్పాటు చేసిన రాళ్ళు తొలగించారు. యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు.

గజాలుగా భూమి అమ్మకం..ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంలో భాగంగా ఓ వ్యాపారి ఈ దందా చేపట్టారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి ల్యాండ్ కన్వర్షన్ లేకుండా వ్యవసాయ భూమిగా చూపించి అక్రమంగా ప్లాట్లు అమ్ముకుంటున్నారు. ఫాం ల్యాండ్ అంటూ బయటకు చెబుతున్న నిర్వాహకులు సెంట్లు, గజాలు లెక్కన ప్లాట్లు అమ్మకాలు మొదలుపెట్టారు. ఇందుకోసం రంగురంగుల బ్రోచర్లతో అమాయకులకు వల వేసారు. మల్లిసాల ప్రజలు అక్రమార్కులపై ఫిర్యాదు చేయడంతో ఈ సంచలన కథనం సూర్య అందించింది.

కల్తీ నెయ్యి తయారు చేస్తున్నారన్న సమాచారంపై తనిఖీలు

– నమూనాల సేకరణ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లాలోని పెద్దాపురం మండలంలోని జి. రాగంపేట గ్రామంలోని అంజి డెయిరీ నందు కల్తీ నెయ్యి తయారు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంపై బుధవారం విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులతో కలిసి తనిఖీ చేయగా సదరు అంజి డెయిరీ యాజమాని పిల్లి రవికిరణ్ నెయ్యి, నూనెల విక్రయానికి సంబందించి ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్సు పొందియున్నారు మరియు లైసెన్సు పొందకుండానే నెయ్యి తయారీ చేస్తున్నందున ఫుడ్ సేఫ్టీ అధికారులు సదరు షాపు యజమానికి నోటీసులు జారీ చేశారు. సదరు షాపు నుండి ఫుడ్ సేఫ్టీ అధికారులు 2 రకాలు అనగా 1 శుద్ధి చేసిన పామాయిల్ మరియు 1 ఆవు నెయ్యి ను విశ్లేషణ నిమిత్తం నమూనాలు సేకరించారు. విశ్లేషణ నిమిత్తం సేకరించిన నమూనాల ఫలితాలు వచ్చు వరకు సదరు షాపు నందు గల శుద్ధి చేసిన పామాయిల్ 648 కేజీలు, తయారు చేసిన నెయ్యి 216 కేజీలను ఫుడ్ సేఫ్టీ అధికారులు స్వాధీన పరుచుకున్నారు. ధృవీకరించని కాట కలిగివుండుట చేత, ప్యాకింగ్ లైసెన్స్ లేకపోవుట చేత, ప్యాకింగ్ బాటిల్స్ పై వినియోగదారు సంరక్షణ వివరములు లేనందున లీగల్ మెట్రాలజి అధికారులు 3 కేసులు నమోదు చేశారు. ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ ఎస్పీ కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో నెయ్యి, నూనె మొదలగువాటిని ఎటువంటి అనుమతులు లేకుండా అమ్మకములు చేసిన, తయారుచేసిన సదరు వ్యక్తులు/సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో కార్యాలయ సబ్ ఇన్‌స్పెక్టర్ జగన్నాధరెడ్డి, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, లీగల్ మెట్రాలజీ అధికారి మోహన్, ఫుడ్ సేఫ్టీ అధికారి సుబ్బారావు మరియు హెడ్ కానిస్టేబుల్ జీవానందం, కానిస్టేబుల్ కిషోర్ పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లలో సౌకర్యాలు పక్కాగా ఉండాలి

రంపచోడవరం,మేజర్న్యూస్ : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సెక్టార్ అధికారులు రూట్లు, పోలింగ్ బూత్‌లలో మౌలిక సదుపాయాలు పక్కాగా ఉండాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశం హాల్లో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లుపై చర్చించారు. పోలింగ్ కు సంబంధించి రూట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు సబ్ కలెక్టర్ సెక్టార్ అధికారులతో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 399 పోలింగ్ బూత్‌లలో 59 మంది సెక్టార్ల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. సెక్టారు అధికారులకు కేటాయించిన రూట్లలో ఎప్పటికప్పుడు పర్యటించి రూట్ మ్యాప్‌లు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. సెక్టారుఅధికారులకు సంబంధించిన సమస్యలు ఏమైనాఉంటేతమ దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్లు ఎన్.వి.వి.సత్యనారాయణ, శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్లు లక్ష్మణ్, ఇందిరా బాయి, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో 'ఈవీఎం'లు తరలింపునకు ప్రత్యేక భద్రత

– రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ వెల్లడి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరిగిన తర్వాత లోతట్టు ప్రాంతాలు నుండి ఈవీఎంలను ప్రత్యేక భద్రత తో తరలించేందుకు చర్యలు తీసుకుంటామని రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ అనంతరం రంపచోడవరం కేంద్రానికి ఈవీఎంలు గుర్తేడు నుండి హెలికాప్టర్, రోడ్డు మార్గంలో తీసుకొచ్చేందుకు హెలీప్యాడ్ ల్యాండింగ్ ప్రాంతాన్ని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ బుధవారం పరిశీలించడం జరిగింది. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని గుర్తేడు, పాతకోట తదితర లోతట్టు ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌లకు సంబంధించిన ఏర్పాట్లను సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వ్.రామవరం మండలం ఎగువ ప్రాంతంలో సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పుడు ఈవీఎంలను ప్రత్యేక భద్రత వలయంలో ఏవిధంగా తీసుకురావాలి, అదేవిధంగా హెలీ ప్యాడ్, రోడ్డు మార్గాన ఏవిధంగా తరలించాలనే అంశంపై సబ్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు అన్ని పోలింగ్ బూత్ ల్లో ప్రత్యేక భద్రత వలయంలో ఎన్నికలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. సబ్ కలెక్టర్ వెంట డిప్యూటీ తహసిల్దార్ కె.సుధాకర్ బాబు, గుర్తేడు సర్పంచ్ గొర్లె దుష్యంతుడు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు మండల కేంద్రంలో బిజేపి భారీ ప్రచార యాత్ర

చింతూరు, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు చింతూరు డివిజన్ కేంద్రంలో బిజేపి చింతూరు మండల కమిటీ (డి.వి.ఎస్.ఎన్.రమణారెడ్డి) అధ్వర్యంలో భారీ ప్రచార యాత్ర చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రజలకందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని పాటల ద్వారా కరపత్రాలు ద్వారా వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రతి ఒక్కరికీ కేంద్ర పథకాలను వివరిస్తూ ప్రదర్శన చేయడం జరిగింది. రాబోయే కాలంలో దేశంలో బిజెపి మళ్ళీ గెలవాల్సిన అవసరం ప్రజలకు వివరిస్తూ బిజెపి పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని ప్రసంగించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, రాష్ట్ర రైతు మోర్చా నాయకులు నోముల రామారావు, పార్టీ నాయకులు ముత్యాల రాంబాబు, కరక పవన్, నోముల సత్యనారాయణ, ఎస్‌టి మొర్చా నాయకులు తుర్రం అశోక్, పార్టీ సీనియర్ నాయకులు సన్యాసి మల్లయ్య, సవలం వీర్రాజు, పార్టీ రైతు నాయకులు కట్టం ముత్తయ్య, కట్టం రమేష్, సలాడి రాఘవేంద్ర, కుర్సం నరేంద్రుడు, పుసం భద్రయ్య, బిజెపి పార్టీ బిసి సెల్ నాయకులు పంబి భూపేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణం ఎమ్మెల్యే కన్నబాబు కృషి ఫలితమే

– సర్పంచ్ బెజవాడ

– అఖండ మెజారిటీతో ఇద్దరం గెలుపొంది మళ్లీ దర్శించుకుంటాం

– ఎమ్మెల్యే కన్నబాబు, ఎంపీ అభ్యర్థి చలమల శెట్టి సునీల్

– గజమాలతో ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ

కాకినాడ రూరల్, మేజర్న్యూస్ : తిమ్మాపురం గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ పునఃప్రతిష్ట గ్రామ సర్పంచ్ జేఎన్టీయూ ఎగ్జిక్యూటివ్‌బోర్డ్‌మెంబర్ బెజవాడ సత్యనారాయణ, ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా అత్యంత వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, రూరల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ చలమలశెట్టి సునీల్, పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ లచ్చారావు ఆలయ ఈవో అర్చకులు ఘన స్వాగతం పలికారు. విగ్రహ ప్రతిష్ట హోమంలో పాల్గొని శ్రీరుక్మిణిసత్యభామసమేత వేణుగోపాలస్వామి వారిని దర్శించుకుని ధ్వజస్తంభప్రతిష్టకార్యక్రమంలోపాల్గొని అనంతరం పలకాన్ని ఆవిష్కరించారు.ఈసందర్భంగాసర్పంచ్‌బెజవాడ సత్య నారాయణ మాట్లాడుతూ సుమారు 300 సంవత్సరాల చరిత్ర కరిగిన ఈ దేవాలయం ఈరోజు అభివృద్ధి చెందడానికి కారణం ఎమ్మెల్యే కన్నబాబు కృషి ఫలితమేనని వచ్చే ఎన్నికల్లో ఎంపీగా చలమలశెట్టి సునీల్,మళ్లీ ఎమ్మెల్యేగా కన్నబాబు గెలుపొందాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కన్నబాబు, ఎంపీ అభ్యర్థి సునీల్ మాట్లాడుతూ ఈ దేవాలయం విగ్రహ ప్రతిష్టకు రావడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని, 50 లక్షలు సిజిఎఫ్ నిధులు, 75 లక్షలు గ్రామస్తులు దాతల సహకారంతో కోటి

25 లక్షలు వ్యయంతో అత్యంత వైభవంగా సుందరంగా కేవలం 10 నెలల్లోనే నిర్మించిన ఘనత సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ కు దక్కుతుందని అన్నారు. ఈ ఆలయానికి సంతాన వేణుగోపాలస్వామి అని కూడా పిలుస్తారని, పిల్లలులేనివారు ఈ ఆలయాన్ని దర్శించుకుంటే సంతానం కలుగుతుందని, మళ్లీ ఇరువురు అఖండ మెజారిటీతో గెలిచిన అనంతరం ఈ ఆలయాన్ని దర్శించుకుంటామని ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ కమిటీ ముగ్గురికి దుస్సాల కప్పి గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ల్యాండ్ లార్డ్‌రావు రవి కిరణ్, వైసిపి నాయకులు ముత్యాల సతీష్, రమణతి మురళి, పబ్బినీడి పాపారావు, తోటకూర శ్రీనివాస్ కోమల సత్యనారాయణ, కాళ్ల చంటి, బెజవాడ బ్రదర్స్, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టిడిపి ప్రభుత్వంలోనే టైలర్స్‌కు సంక్షేమ పథకాలు

– టైలర్స్ డే కార్యక్రమంలో కొండబాబు

కాకినాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో టైలర్స్‌కు అనేక సంక్షేమ పథకాల అమలు చేయడం జరిగిందని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ అన్నదాన సమాజంలో కాకినాడ టౌన్ & రూరల్ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నవ్యాంధ్ర రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ జిల్లా ఇంచార్జ్ ఏఎస్ఎన్ మూర్తి, కాకినాడ జిల్లా అధ్యక్షులు టి.చిట్టిబాబు ఆధ్వర్యంలో టైలరింగ్ మిషన్ సృష్టికర్త విలియమ్స్ హెూ చిత్రపటానికి కొండబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ టైలర్స్ ఆర్థిక అభివృద్ధి తోడ్పాటుకు గత తెలుగుదేశం పార్టీ హయాంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కల్పించి కుట్టు మిషన్ అందించి, సబ్సిడీ రుణాలు అందించి టైలర్స్ ను ఆదుకోవడం జరిగిందని, నేడు వైసీపీ ప్రభుత్వంలో టైలర్లకు రుణాలు కూడా అందించలేని పరిస్థితి నెలకొందని, టైలర్ అసోసియేషన్ ఏర్పాటు చేస్తే రుణాలు వస్తాయని సూచించడంతో కాకినాడ టౌన్ & రూరల్ అసోసియేషన్‌తోపాటు ఫెడరేషన్ కూడా టైలర్స్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, తెలుగుదేశం ప్రభుత్వ అధికారంలోకి రాగానే టైలర్స్ అభివృద్ధికి మరింత కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ సభ్యులు పి.రామదాసు, ఎన్.సత్తిరాజు, కాకినాడ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రఘుబాబు, రాధాకృష్ణ, ట్రెజరర్ కృష్ణారావు, సభ్యులు దుర్గారావు నాగేశ్వరరావు, మురళీకృష్ణ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు జి. సుగుణ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు విజయకేతన బహిరంగ సభకు కాకినాడ నుండి భారీగా తరలివెళ్ళిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు

కాకినాడ, మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెం తెలుగు విజయ కేతన బహిరంగ సభకు కాకినాడ నియోజకవర్గం నుండి సిటీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రత్తిపాడు నందు తెలుగుదేశం జనసేన పార్టీలు ఉమ్మడి నాయకత్వంలో నిర్వహిస్తున్న తెలుగు జన విజయసంకేతం జెండా సభకు కాకినాడ సిటీ నియోజకవర్గం నుండి 5 బస్సులు, 200 కార్లతో పెద్ద ఎత్తున తరలివెళ్లడం జరుగుతుందని, వైస్సార్సీపీ ప్రభుత్వంను గద్దె దించి, జగన్మోహన్ రెడ్డిని శాశ్వతంగా ఇంటికి పంపించడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేస్తున్నారని అన్నారు. ఈ సభ ద్వారా కొత్త చరిత్ర సృష్టించబోతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా టిడిపి, జనసేన ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, పలివల రవి, బంగారు సత్యనారాయణ, అంబటి చిన్న, గుజ్జి బాబు, సీకోటి అప్పలకొండ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏ.జగదీష్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఏ.జగదీష్ సిద్ధాంత వ్యాసం "డిజైన్ అండ్ అనాలిసిస్ ఆఫ్ స్పేసర్స్ ఇన్ గ్యాస్ ఇన్సులేటెడ్ సిస్టమ్స్ అండర్ వేరియస్ ఇంపెర్ఫెక్షన్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగంలో లభించినది. ఏ.జగదీష్ తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా.జి.వి.శివ కృష్ణారావు మరియు పులివెందులలోని జెఎన్‌టియుఏ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ పులివెందుల ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా.జి.వి.నగేష్ కుమార్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

మార్చి ఒకటి నుండి శ్రీ రాఘవేంద్ర బృందావన వార్షికోత్సవాలు



కాకినాడ, మేజర్ న్యూస్ : శ్రీ రాఘవేంద్రస్వామి బృందావన సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక సూర్యారావుపేట లోనున్న శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనం ప్రతిష్టించి 46 సంవత్సరాల సందర్భంగా మార్చి ఒకటి నుండి నాలుగు వరకు శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావన 46వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు సమితి కోశాధికారి వై.వెంకటేష్ తెలిపారు. మార్చి 1న నాగ దోష నివారణార్థం శుక్రవారం ఉదయం 7 గంటల నుండి ఆశ్లేష బలి సేవా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. మార్చి 2 నుండి నాలుగో తారీఖు వరకు బ్రహ్మ కలశాభిషేక రథోత్సవ సహిత సర్వసేవ, కలశాభిషేక సహిత రంగ పూజ, కనకాభిషేక సేవ, పంచామృతాభిషేకములు, కలశాభిషేకాలు, గురువుల పాదపూజ, సహస్ర నామము, అష్టోత్తరము, విశేష తులాభార సేవ మొదలైన సేవా కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేశామని వెంకటేష్ తెలిపారు. నాలుగో తారీఖు సాయంత్రం నాలుగు గంటల నుండి శ్రీ రాఘవేంద్రస్వామి ఉత్సవ విగ్రహంతో నగర ప్రధాన వీధులలో రథోత్సవం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు బృందావన ప్రాంగణంలో ఉన్న కార్యాలయంలో అడిగి తెలుసుకోవచ్చని తెలిపారు. ట్రస్ట్ ఆఫీసు సెల్ నెంబర్ 70139 80828 సంప్రదించవచ్చు అన్నారు.

క్రీడలకు అంతర్జాతీయ గుర్తింపే లక్ష్యం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నబాబు
- కన్వర్టబుల్ ఇండోర్‌స్టేడియం ప్రారంభం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కాకినాడ,మేజర్‌న్యూస్ : అంతర్జాతీయంగా క్రీడారంగానికి మరింత ప్రోత్సాహాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని మాజీ మంత్రి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. స్థానిక సురేష్‌నగర్‌లో రూ.20 కోట్లతో నిర్మించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కర్వర్టబుల్ ఇండోర్‌స్టేడియంను ఎమ్మెల్యే కన్నబాబు ప్రారంభించారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కాకినాడ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్, స్మార్ట్‌సిటీ సీఈవో, ఎండీ, కార్పొరేషన్ కమిషనర్ జె.వెంకటరావు తదితరులు వివిధ విభాగాలను ప్రారంభించారు. 1200 మంది కూర్చుని క్రీడలను వీక్షించేందుకు ఏర్పాటు చేసిన గేలరీ, ఇండోర్‌గేమ్స్, బోర్డుగేమ్స్ ప్రాంగణం, ప్రథమ చికిత్సగది, కేంటిన్, స్టోరేజ్ గదులు, క్రీడాకారులకు ప్రత్యేక వసతి, రిసెప్షన్-వెయిటింగ్‌హాల్, విశ్రాంతి సదుపాయాలతో సహా అన్ని రకాల సదుపాయాలు ఇక్కడ కల్పించారు. బాడ్మింటన్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్స్, జూడో, కబడ్డీ, ఖో-ఖో, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, టైక్వాండో, వాలీబాల్, రెజ్లింగ్ వంటి పోటీలకు అనువుగా ఈ కన్వర్టబుల్ స్టేడియంను తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ తొలివిడత రూ.20కోట్లతో స్టేడియం నిర్మాణం పూర్తయ్యిందని, మలిదశలోమరోరూ.8కోట్లతోమరిన్నిసదుపాయాలు కల్పించనున్నామనిచెప్పారు.గ్రామీణప్రాంతాల్లోని క్రీడాకారులను కూడా ప్రోత్సహించి వారిలో అంతర్లీనంగా ఉన్న ప్రతిభాపాటవాలను వెలికి తీసేందుకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిఎన్నోచర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇందులో భాగంగా ఆడుదాం ఆంధ్రా పేరుతో క్రీడా పోటీలను కూడా ప్రోత్సహిస్తున్నారన్నారు.కాకినాడసిటీఎమ్మెల్యేద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ క్రీడలకు చిరునామాగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నదేప్రధాన సంకల్పమన్నారు. కాకినాడలో అధునాత సౌకర్యాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్‌పూల్ నిర్మాణం కూడా చేపడతామన్నారు. ఇప్పటికే స్కేటింగ్ రింక్ నిర్మాణం కూడా పూర్తిచేశామన్నారు.వైఎస్ఆర్‌సీపీ కాకినాడ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్ మాట్లాడుతూ ప్రపంచ పటంలో కాకినాడ క్రీడాఖ్యాతిని చాటిచెప్పేలా ఇక్కడ అధునాతన వసతులతో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు కావడం మంచి పరిణామమన్నారు. క్రీడారంగంలో యువతను ప్రోత్సహించేందుకు ఇవి ఎంతగానో తోడ్పడతాయన్నారు. జాతీయస్థాయిలో ఇక్కడి స్టేడియంలు ప్రత్యేక గుర్తింపును సాధిస్తాయన్నారు. స్మార్ట్‌సిటీ సీఈవో, ఎండీ జె.వెంకటరావు స్టేడియం నిర్మాణ ప్రగతిని ప్రజాప్రతినిధులకు వివరించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీ.హెచ్. నాగనరసింహారావు, స్మార్ట్‌సిటీ ఎస్ఈ పి.వెంకటరావు, ఎంహెచ్‌వో డాక్టర్ పృథ్వీచరణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, జెసిఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లింగం రవి, స్థానిక కార్పొరేటర్ వడ్డి మణికుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్ఐఈపిఐడి ఆధ్వర్యంలో టిఎల్ఎం కిట్స్ పంపిణీ

కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లాలో ఎం.ఆర్. విద్యార్థుల కొరకు కంపోజిట్ రీజనల్ సెంటర్ - నెల్లూరు, ఎన్ఐఈపిఐడి ఆధ్వర్యంలో నిర్వహించిన టిఎల్ఎం కిట్స్ పంపిణీ కార్యక్రమము సమగ్రశిక్షా మీటింగ్ హాల్ నందు జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి మరియు అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ పి.రమేష్ మాట్లాడుతూ గత సం.లో జిల్లాలో ధరఖాస్తు చేసుకొన్న అర్హులైన 28 మంది ఎం.ఆర్. విద్యార్థులకు ఒక్కొక్కరికీ సుమారు రూ.10,000 లు విలువ చేసే టిఎల్ఎం కిట్స్ ను పూర్తి ఉచితముగా అందించడం జరిగినదని అన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఈ కిట్ ఎం.ఆర్. (మెంటల్లీ రిటార్డెడ్) పిల్లలకు నిత్య జీవితంలో వారి పనిని వారే చేసుకోవడానికి ఎంతో ఉపయోగకరమని, వీటిని ఎలా ఉపయోగించాలో మరియు ఏఏ సంధర్భములలో ఉపయోగించాలో అన్నీ విపులంగా కిట్ నందు పొందుపరచడమైనదని అన్నారు. ఈ కిట్స్ ద్వారా వారు ఎవరిపైన ఆధారపడకుండా ఏక్టివిటీ చేయుటద్వారా వారు అవసరమైన వారి పనులను వారే స్వయంగా చేసుకొనేటట్లుగా కిట్స్ ఉపయోగపడతాయని అన్నారు. జిల్లాలో అందరు జఖూచీ పిల్లలందరినీ సర్వే ద్వారా గుర్తించి వారికి అవసరమైన ఈ టిఎల్ఎం కిట్లు అందేట్లుగా కంపోజిట్ రీజనల్ సెంటర్ - నెల్లూరు, ఎన్ఐఈపిఐడి వారిచే మరొక అసెస్‌మెంట్ క్యాంప్ నిర్వహిస్తామని, అర్హులైన వారికి టిఎల్ఎం కిట్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అలాగే పాఠశాలలకు హాజరగు అర్హులైన దివ్యాంగులైన చిన్నారులకు ప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్, ఎస్కార్ట్, హెూం బేస్డ్, రీడర్, గర్ల్స్ స్టైఫండ్ అలవెన్సెస్ లు అందించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, జఖూచీ పిల్లలందరూ తప్పనిసరిగా స్కూల్ కు హాజరయ్యే విధముగా తల్లితండ్రులు చొరవ తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో సమగ్ర శిక్ష ఐ.ఇ. కో-ఆర్డినేటర్, చామంతి నాగేశ్వరరావు, కంపోజిట్ రీజనల్ సెంటర్ - నెల్లూరు, ఎన్ఐఈపిఐడి సంస్థ నుండి వచ్చిన టి.రాకేష్ మరియు జఖూచీ పిల్లలు, పిల్లల తల్లితండ్రులు, ఐ.ఇ.ఆర్.పి లు పాల్గొన్నారు.

గొల్లప్రోల్లో ఘనంగా టైలర్స్ డే

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ టైలర్స్ డేను గొల్లప్రోలులో బుధవారం ఘనంగా నిర్వహించారు. కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ ఏలియస్ జయంతిని పురస్కరించుకుని జై గణేష్ టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి గొల్లప్రోలు స్వచ్ఛభారత్ సభ్యుల సంఘం అధ్యక్షుడు కొసిరెడ్డి రాజా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం టైలర్స్ యూనియన్ సభ్యులు కొసిరెడ్డి రాజాతో కలిసి పట్టణ శివారు మామిడితోటలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ టైలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. 300 యూనిట్ల విద్యుత్తు ఉచిత సరఫరా చేయాలని అన్నారు. 50 సంవత్సరాల నిండిన ఈ వృత్తిలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు కొసిరెడ్డి రాజాతో కలిసి టైలర్స్ యూనియన్ సభ్యులు ఏలియస్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు పెనుగొండ రాజు, సెక్రెటరీ కూరాకుల పాపారావు, జాయింట్ సెక్రెటరీ దాసం కొండబాబు, కొర్ని నాగేశ్వరరావు, ఆదిమల్ల కళ్యాణి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

మెళ్ళూరు హైస్కూల్ నందు స్ఫూర్తిదాయకంగా సైన్స్ డే కార్యక్రమం

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : సర్ సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన సందర్భంగా ఫిబ్రవరి 28న నిర్వహించే నేషనల్ సైన్స్ డే కార్యక్రమం బిక్కవోలు మండలం మెళ్ళూరు చవ్వాకుల పెద్దభూలోకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తిదాయకంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పలు సైన్స్ ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకున్నాయి. హైస్కూల్ ప్రాంగణం అంతా సైన్స్‌ని ప్రతిబింబించే ముగ్గులతో తీర్చిదిద్దారు. వివిధ ప్రాజెక్టుల వివరాలను విద్యార్థులు సోదాహరణంగా వివరించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ హెచ్.ఎం.జి.లక్ష్మి మాట్లాడుతూ భారతీయ విజ్ఞాన శాస్త్రానికి సర్ సి.వి. రామన్ దిక్సూచి లాంటివారని, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి.సత్యసాయిరాం, వైస్ ప్రెసిడెంట్ కె.ఆనంద్, సైన్స్ టీచర్స్ ఎ.వెంకటరాజు, వి.వి.ప్రసాద్, ఇతర హైస్కూల్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్చ్1న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

పెద్దాపురం, మేజర్ న్యూస్ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను నిలుపుదల చేస్తూ ఇచ్చిన 1214 మెమోను రద్దు చేసి, సంక్షేమ బోర్డు పథకాలను కొనసాగించాలని, 2019 నుంచి పెండింగులో పెట్టిన క్లెముల పరిహారాన్ని తక్షణం కార్మికులకు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం తరలించుకుపోయిన కార్మికుల సొమ్ము రూ.2500 కోట్లు తిరిగి సంక్షేమ బోర్డుకు జమ చేయాలని కోరుతూ మార్చ్1వ తేదిన కాకినాడ కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఎపి బిల్డింగ్ & అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు పెద్దాపురం మండల కమిటి) ఆధ్వర్యంలో గోడపత్రికలను పెద్దాపురం దివిలి ప్రాంతాలలో ఆవిష్కరించారు.

గత ఎన్నికల్లో తక్కువ పోలింగ్ నమోదు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు నియోజక వర్గ స్థాయిలో ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం, గత ఎన్నికల్లో తక్కువ పోలింగ్ నమోదు అయిన పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటింగ్ శాతం పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి కె.మాధవీలత పేర్కొన్నారు.బుధవారం కొవ్వూరులో సంస్కృత కళాశాల,సంస్కృత ఉన్నత పాఠశాల, ఎస్ఎఎన్ జెడ్పీ బాలికొన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆర్వో తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ కొవ్వూరు నియోజక వర్గంలో 2019 ఎన్నికల్లో 86.41 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు తెలిపారు. నియోజక వర్గ సగటు కంటే తక్కువ పోలింగ్ జరిగిన పి ఏస్ వారిగా వివరాలు మీకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదు అయిన పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక స్వీప్ కార్య కలాపాలను చేపట్టాల్సి ఉందన్నారు. జిల్లాలో గత ఎన్నికల్లో నియోజక వర్గాల వారీగా తక్కువ ఓటు నమోదు చేసిన పిఎస్‌లను గుర్తించి, రాజకీయా పార్టీలతో కలిసి అక్కడ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చెప్పట్టాల్సిఉందన్నారు. రాజ్యాంగ కల్పించిన ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. అందులో భాగంగానే గత సార్వత్రిక ఎన్నికల్లో కొవ్వూరు నియోజక వర్గం పరిధిలోని పి ఎస్ లలో నియోజక వర్గం సగటు ఓటు నమోదు 86.41 శాతం కంటే తక్కువ నమోదు అయిన 69.12 శాతం 76.97 శాతం వరకు ఉన్న పోలింగ్ కేంద్రాల బిఎల్‌వో లతో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఆర్వో, ఈ ఆర్వో లు, సెక్టరల్ అధికారులుతో కలిసి క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని అధ్యయనం చేసెందుకు పర్యటించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఓటర్ల లో చైతన్యం తీసుకుని రావడం కోసం తగిన ప్రణాళికలు, కార్యచరణ సిద్ధం చెయ్యాలని ఆర్వో ను ఆదేశించారు. ఓటింగ్ శాతం పెరిగేలా బి ఎల్ వో లు ఇంటింటికి తిరిగి చైతన్యం తీసుకుని రావాలన్నారు.ఈవిఎమ్ మిషన్‌లపై అవగాహన కల్పించడం , రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులను కలుపుకుని వెళ్ళి, ఓటింగ్ శాతం పెరిగేలా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈపర్యటన సమయంలో పలువురు ఓటర్లతో కలెక్టర్ ముఖాముఖి సంభాషణ చెయ్యడం జరిగింది.కలెక్టర్ వెంట కొవ్వూరు నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి,సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, తహసిల్దార్ కె. మస్తాన్, మునిసిపల్ కమీషనర్ బి. శ్రీకాంత్,బిఎల్వోలు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ రైతు భరోసా- పీఎం కిసాన్ పథకం మూడవ విడత నిధులు విడుదల

- 1,80,609 మంది రైతులకు రూ.36.33 కోట్ల ఆర్థిక సహాయం

కాకినాడ, మేజర్‌న్యూస్ : అన్నదాతల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ రైతు భరోసా-పీఎం కిసాన్ పథకం క్రింద వరుసగా 5వ ఏడాది మూడో విడతగా 1,80,609 మంది రైతులకు రూ.36.33 కోట్ల ఆర్థిక సహాయాన్ని జిల్లాలోని రైతులకు నేరుగా జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా తెలిపారు.బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ పథకం క్రింద వరుసగా ఐదో ఏడాది, మూడో విడత ఆర్థిక సహాయన్ని, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల రాయితీని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా..జాయికలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, జిల్లా లబ్దిదారు రైతులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం జిల్లాలో అర్హులైన 1,80,609 మంది రైతులకు రూ.36.33 కోట్లను వారి ఖాతాలకు జమచేస్తూ మెగా చెక్కును రైతులకు అందజేశారు. అలాగే రూ.1లక్ష లోపు రుణాలకు, నిర్ణీత గడువులోపు చెల్లించిన 34,270 మంది రైతులకు వడ్డీ రాయితీ పరిహార రూ. 5.35 కోట్ల మొత్తాన్ని పంపిణీ చేస్తూ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా - పీఎం కిసాన్ పథకం కింద 2019 నుంచి గత నాలుగున్నర ఏళ్లలో 1,80,434 మంది రైతులకు రూ.1085.50 కోట్ల మేరకు పెట్టుబడి సహాయం అందించడం జరిగందని తెలిపారు. వరుసగా 5వ ఏడాదిగా మూడో విడతగా రూ.36.33 కోట్ల ఆర్థిక సహాయాన్ని రైతులకు అందించడం జరుగిందన్నారు. అదేవిధంగా 2021-22 రబీ, 2022 ఖరీఫ్ లో రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన 34,270 మంది రైతులకు రూ. 5.33 కోట్లు రైతులు తమ బ్యాంకు ఖాతాలో డీబీటీ పద్ధతిలో సొమ్ము జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేస్తోందని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బీవీఎస్సీ.హరి, జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎన్.మల్లికార్జునరావు, ఏపీఎంఐపీ పీడీ జీవీవీవీ ప్రసాదరావు, వ్యవసాయ అధికారులు గాయత్రి, లబ్దిదారు రైతులు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం-2024

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలోజాతీయ సైన్స్ దినోత్సవం 2024 కార్యక్రమం ఘనంగా జరిగింది. సుప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ను కనుగొని "కాంతి" పై పరిశోధన జరిపి 1930లో నోబెల్ బహుమతి అందుకున్నారు. 1986 నుండి ప్రతి ఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నాము. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా అభ్యసించినప్పుడే పరిపూర్ణ విజ్ఞానవంతులు అవుతారని అన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో అధినాతన కోర్సులు ప్రవేశ పెడుతూ సైన్స్ కు, శాస్త్ర పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల, మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ పి.ఎస్ రంజిత్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుండాలని అన్నారు. నూతన ప్రయోగాలను చేసి ఆవిష్కరణలు జరిపేలా ప్రయత్నాలు చేయాలని సామాన్యులకి అవసరమైన ప్రయోగాలు అందించాలని అన్నారు. విద్యార్థులు గొప్ప పరిశోధకులుగా , శాస్త్రవేత్తల రాణించాలని పిలుపునిచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్, డేటా సైన్స్ కోర్సులలో విద్యార్థులకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రాజెక్టులను సందర్శించి అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు సైన్స్ ఎగ్జిబిషన్ పోటీల విజేతలను ముఖ్య అతిథి అభినందించారు. విజేతలకు జ్ఞాపికలను మరియు ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సైన్స్ విభాగాల అధ్యాపకులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జి మూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వి ఎస్ ఎన్ కుమార్ , తదితర సైన్స్ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

టైలర్స్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు ఇవ్వాలి

- ఘనంగా టైలర్స్ డే

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : రంపచోడవరంలో టైలర్స్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు ఇవ్వాలని శ్రీ చైతన్య ప్రాథమిక టైలర్స్ సహకార సంఘం అధ్యక్షులు గంగుల త్రిమూర్తులు విజ్ఞప్తి చేశారు. టైలర్స్ డే కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ చైతన్య ప్రాథమిక టైలర్స్ సహకార సంఘం అధ్యక్షులు గంగుల త్రిమూర్తులు ఆధ్వర్యంలో టైలర్స్ డే కార్యక్రమాలు ర్యాలీతో ప్రారంభించారు. కాగా రంపచోడవరం మండలం జాగరంపల్లి గ్రామ సమీపంలో సుమారు వందమంది టైలర్ల సంఘంసభ్యులతోసమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా మహిళా టైలర్‌లతో ఆటల పోటీలు, సన్మాన కార్యక్రమాలు, విందు నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్ల సంఘం అధ్యక్షులు త్రిమూర్తులు మాట్లాడుతూ టైలర్లకు అన్ని జిల్లాలలో శాసనసభ్యులు నిధులు నుండి కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇస్తున్నారని, అలాగే రంపచోడవరం టైలర్స్ యూనియన్ వారికి ఎమ్మెల్యే నిధులు నుండి నిధులు మంజూరు చేసి టైలర్లకు ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. టైలర్స్ సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బిఎల్ఓల పాత్ర అత్యంత కీలకం

- ఈఆర్వో సీతారామారావు - ఎన్నికల విధులపై శిక్షణ

పెద్దాపురంరూరల్,మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికలలో బిఎల్ఓల పాత్ర అత్యంత కీలకమని, పెద్దాపురం నియోజకవర్గ ఈఆర్వో మరియు ఆర్డీఓ జె.సీతారామారావు పేర్కొన్నారు. బుధవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల విధులపై బిఎల్ఓలుకు శిక్షణ ఇచ్చారు. ఎన్నికల ముందు రోజు, ఎన్నికలు జరిగే రోజున పనిచేసే విధానం, ఇవిఎం, వివిప్యాట్ నిర్వహణ, ఇతర అంశాలపై శిక్షకులు వీరికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈఆర్వో సీతారామారావు మాట్లాడుతూ ఎన్నికల విధులలో ఉండే సిబ్బంది సందేహాలను నివృత్తి చేసుకుని, సంపూర్ణ అవగాహనతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయాలన్నారు. విధి నిర్వహణలో ఎటువంటి పొ

చినవెంకన్న సేవలో రాష్ట్ర మంత్రులు

గోపాలపురం, మేజర్ న్యూస్ : గోపాలపురం నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని డిప్యుటీ సీఎం, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యన్నారాయణ, రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనితలు బుధవారం ఉదయం సందర్శించారు.

ఆలయానికి విచ్చేసిన వారికి ముందుగా దేవస్థానం అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు వారికి శ్రీవారి శేషవస్త్రాలను కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలికారు. ఆ తర్వాత ఆలయ ఈఓ వేంద్ర త్రినాధరావు చినవెంకన్న జ్ఞాపికలను, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్వీ నివృతరావు, ట్రస్టుబోర్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పి.కిరణ్ కుమార్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ,మేజర్‌న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు పి.కిరణ్ కుమార్ సిద్ధాంత వ్యాసం "సింథసిస్, క్యారెక్టరైజేషన్ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ నోవల్ మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కెమిస్ట్రీ విభాగంలో లభించినది.

పి.కిరణ్ కుమార్ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) కెమిస్ట్రీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎస్.సత్యవేణి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

జగనన్న భరోసా - అభివృద్ధిలో రాజానగరం ముందంజ...

- పాలనలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు...
- రాజానగరం నియోజకవర్గంలో అభివృద్ధిలో గణనీయమైన పురోగతి, మరింత అభివృద్ధి కోసం మీ అందరూ మద్దతుగా నిలవాలి
- ఇంటింటికి త్రాగునీరు అందించే విధంగా చర్యలు...
- రూ.2 కోట్ల 15 లక్షల రూపాయలతో నాలుగు ఓవర్ హెడ్ ట్యాంకుల ప్రారంభోత్సవం...
- రూ.48.60 లక్షల రూపాయలతో శ్రీకృష్ణపట్నం గ్రామంలో రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్, అంబేద్కర్ పార్క్ ప్రారంభోత్సవం..
- రూ.17.92 లక్షల రూపాయలతో చెరువు అభివృద్ధి పనులకు శ్రీకారం...
- పలు గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జక్కంపూడి రాజా...

రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ : గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. బుధవారం రాజానగరం మండలం పాత తుంగ పాడు, రాధేయపాలెం, శ్రీకృష్ణపట్నం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమంలో ఎమ్మెల్యే జక్కంపూడిరాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఏగ్రామానికి అయినా వెళ్లిన అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనపడుతుందని, జరిగిన అభివృద్ధి, సంక్షేమంతో గ్రామంలోని ప్రజలంతా ఆనందంగా ఉంటున్నారన్నారు.గ్రామాలలో ప్రతి ఒక్కరికి మౌలిక వసతులు కల్పించాలన్న ఆలోచనతోనే ఈ ప్రభుత్వం పని చేస్తోందని అందులో భాగంగానే గ్రామాలలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా గ్రామ సచివాలయాల నిర్మాణం, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్లు నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందన్నారు. మన ప్రభుత్వంలో ఏ గ్రామాన్నీ చూసిన గత ప్రభుత్వంతో పోలిస్తే కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసామన్నారు. అందులో భాగంగా రోడ్లు,సిసి డ్రైన్లు,నాడు నేడు పథకంలో భాగంగా పాఠశాల ఆధునికరణ పనులు,చెరువుల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గతంలో మండల కేంద్రాలకు వెళ్లల్సిన పరిస్థితి, అక్కడ సేవలు అందుబాటు ఉంటాయో, ఉండవో తెలియని గందరగోళ పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు జగనన్న పాలనలో వాలంటీర్ల ద్వారా అన్ని సేవలు ఇంటి వద్దనే అర్హులకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నామన్నారు. రాజానగరం మండలంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగం గా 32 ఓవర్ హెడ్ ట్యాంకులు శాంక్షన్ అయ్యాయని, వాటి నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులో తేవడం జరిగిందని అన్నారు. నేడు పాత తుంగపాడు గ్రామంలో 63.4 లక్షల రూపాయలతో చేపట్టిన ఓవర్హెడ్ ట్యాంక్, రాధేయ పాలెం గ్రామంలో 66.6 లక్షల రూపాయలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు, శ్రీ కృష్ణ పట్నం గ్రామంలో రెండు ఓవర్ హెడ్ ట్యాంకులను 85.5 లక్షల రూపాయలతో చేపట్టడం జరిగిందని మొత్తం నాలుగు ట్యాంకులను 2కోట్ల15లక్షల రూపాయ లతో ప్రారంభించి ప్రజలకు అందుబాటులో తేవడం జరిగిందన్నారు. శ్రీకృష్ణపట్నం గ్రామంలో 21.80 లక్షల రూపాయలతో వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం 20.80 లక్షల రూపాయలతో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, ఆరు లక్షల రూపాయలతో అంబేద్కర్ పార్కును నేడు ప్రారంభించామని 17.92 లక్షల రూపాయల తో చెరువు అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టామన్నారు. మన ప్రభుత్వము అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు మన నియోజకవర్గంలో 1158 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు 1142 కోట్ల రూపాయలతో వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందించడం జరిగిందన్నారు. రాజానగరం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నా మని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నారాయణ వర్ధంతి సభలో పాల్గొన్న అజ శర్మ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : యుటిఎఫ్ నాయకులు లక్ష్మీ నారాయణ 9వ వర్ధంతి సభ యూటిఎఫ్ నాయకులు కెనెడి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ.అజ శర్మ పాల్గొని మాట్లాడుతూ బిజెపి, వైసిపి ప్రభుత్వాలు తీసుకువస్తున్న బడ్జెట్ సామాన్యులకు కాకుండా బడాబాబులకు ఉపయోగపడే విధంగా ఉందని, గతంలో బడ్జెట్ సందర్భంగా ఏ వస్తువుల ధరలు పెరుగుతాయో, తగ్గుతాయో తెలిసేదని, ఇప్పుడు ప్రతీసారి ఎప్పటికప్పుడు ధరలు పెరుగుదల ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పోరేట్లకు రాయితీలు ఇవ్వడంలో ప్రభుత్వాలు ముందున్నాయని, ప్రజలకు ఎటువంటి సహకారం చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జోశ్యుల కృష్ణబాబు, రొంగల వీర్రాజు, సీతారామారావు, డి.అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు

పెద్దాపురం, మేజర్‌న్యూస్ : పెద్దాపురం పట్టణంలో స్థానిక 7వ సచివాలయం పరిధిలో బుధవారం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డా.అనూషరాయ్ పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిలర్ తాటికొండ వెంకటలక్ష్మీ పెదకాపు పాల్గొని జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లును ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు డా.అనూష రాయ్ మాట్లాడుతూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు 14 రకాల టెస్టులు నిర్వహించి, ఉచితంగా మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని, కావున ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ శిబిరం నందు పలువురు వైద్యులు వైద్య సేవలు అందజేశారు. ఈ శిబిరంలో సుమారు 423 మందికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని, డా.అనూషరాయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది హెచ్.వి.లు శివరత్నం, వీరలక్ష్మీ, ఫార్మసిస్ట్ విమల, సచివాలయ అడ్మిన్, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

- జనసేన నాయకులు మురాల శెట్టి సునీల్ కుమార్

పిఠాపురం, మేజర్ న్యూస్ : విద్యార్థులు విద్యార్థి దశ నుండే సృజనాత్మకతను పెంపొందించుకోవాలని జనసేన నాయకులు మురాలశెట్టి సునీల్ కుమార్ అన్నారు. పిఠాపురం స్థానిక ఎస్. ఆర్ కళ్యాణ మండపము నందు పిఠాపురం సైన్స్ ఫెయిర్ 2024 కార్యక్రమం నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో సుమారు 31 పాఠశాలలకు చెందిన 62 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ తమ ప్రాజెక్టులను ప్రదర్శించి వివరించారు. కొత్తపల్లి మండలం ఒకటిప్ప జడ్పీహెచ్ఎస్ స్కూల్ కి చెందిన సూర్య కాలేష్ ప్రదర్శించిన ఫాగింగ్ హార్వెస్టింగ్ నీటి పొదుపు ప్రదర్శన ఆకట్టుకుంది. జగ్గయ్య చెరువు బాదం మాధవరావు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు జానకి ఆధ్వర్యంలో పి నవీన శ్రీ సమంతా ప్రదర్శించిన సోలార్ పవర్ ఇరిగేషన్ సిస్టం అలరించింది. ప్రదర్శనలో మొదటి బహుమతిగా చందుర్తి జడ్పీహెచ్ఎస్ స్కూల్ కి చెందిన జి. సురేంద్ర లక్ష్మణ్ లాప్టాప్, షీల్డ్, గోల్డ్ మెడల్ అందుకున్నారు. రెండో బహుమతిగా భాష్యం పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న పెనుమత్స కీర్తన లేనివా టాబ్, షీల్డ్, సిల్వర్ మెడల్ అందుకున్నారు. మూడవ బహుమతిగా కొత్తపల్లి మండలం వాక తప్ప జడ్పీహెచ్ఎస్ స్కూల్ కి చెందిన ఎనిమిదో తరగతి చదువుతున్న కే. అశోక్ అలెక్స డివైస్, మెడల్ షీల్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా మురాలశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ... చిన్న వయసులో ఉండే విద్యార్థులు సృజనాత్మకత అలవర్చుకోవాలని, నూతన ఆవిష్కరణ వైపు అడుగులు వేసే విధంగా ఆలోచన చేయాలని సూచించారు. బాల్య దశ నుండే సృజనాత్మక నలవర్చుకోవడం వల్ల భవిష్యత్తులో ప్రపంచంతో పోటీపడే విధంగా మనల్ని మనం మలుచుకోగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

ఉమ్మడి సభకు జగ్గంపేట నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లిన టిడిపి జనసేన శ్రేణులు

జగ్గంపేట, మేజర్‌న్యూస్ : బుధవారం తాడేపల్లిగూడెంలో జరుగుతున్న తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి సభకు జగ్గంపేట నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లిన తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పిలుపుమేరకు జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి భారీగా వాహనాలతో ర్యాలీగా తరలి వెళ్తున్న వాహనాలకు మండలటిడిపిఅధ్యక్షులు మారిశెట్టి భద్రం, క్లస్టర్ ఇంచార్జ్ జీనుమణి బాబు జండా ఊపి ప్రారంభించారు. గండేపల్లి మండలంనుంచి బయలుదేరుతున్న వాహనాలన్నీ నియోజవర్గ ముఖద్వారం మురారి చేరుకుగా జగ్గంపేట నుండి బయలుదేరి వాహనాలు కూడా మురారి గ్రామం లో రాష్ట్ర టిడిపి కార్యదర్శి లుకోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, మురారి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి రాజు స్వాగతం పలికి అక్కడినుండి అన్ని వాహనాలు కలిసి తాడేపల్లిగూడెం బయలుదేరాయి.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో జరిగే ఉమ్మడి సభకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పిలుపుమేరకు నియోజవర్గంలోని నాలుగు మండలాల నుంచి 4,000 మంది తరలి వెళ్లడం జరుగుతుందని అన్నారు. వైసీపీ పాలనను అంతమొందించి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని తీసుకువచ్చి ప్రజాపాలనకు అందరూ కృషి చేయాలని కోరారు. తాడేపల్లిగూడెంలో ఈ నెల 28 వ తారీఖున జరగబోయే ఉమ్మడి సభను విజయవంతం చేయడం ద్వారా కాకినాడ జిల్లాలో ఏడు సీట్లు ఉమ్మడి అభ్యర్థులు గెలుచుకుని తీరతామని జిల్లాలో వైసీపీకి బోనీ కూడా ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుల చిట్టిబాబు, అడబాల భాస్కరరావు, యల్లమిల్లి సీఎం, తవటం వీరభద్రరావు, గోరజాల వెంకన్న దొర, బోండా శ్రీనుబాబు, గొల్లవిల్లి అప్పలరాజు, తెలగ రెడ్డి భద్ర రావు, వైభోగుల కొండబాబు యాదవ్, గోడే బాల, వెంపాటి రాజు, చిటికెల కన్న బాబు, గండే చిన్న రాజు, యిప్పర్ల సురేష్, తంగేళ్ల అప్పారావు, కాకిలేటి రాయుడు, ఉప్పలపాటి బుల్లబులు, బోళ్ళ సతీష్, కుక్కల రమేష్, కుక్కల సురేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని తాడేపల్లిగూడెం తరలివెళ్లారు.

జాబ్ మేళా..యువతకు వరం కావాలి

- నైపుణ్యం కల్పించి - ఉద్యోగ భద్రత కల్పించండి
- కనీసం ఆరు నెలలు వారి పనితనం చూడాలి
- ప్రాంతీయ 'మెగా జాబ్' మేళాలో ఎంపీ భరత్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జాబ్ మేళా అనగానే నిరుద్యోగు లకు వరం కావాలే కానీ, వారి ఆశలపై నీళ్ళు చల్లేలా ఉండకూడదని రాజమండ్రి ఎంపీ, మార్గాని భరత్ రామ్ అన్నారు. బుధవారం నగరంలోని వీఎల్ పురం, మార్గాని ఎస్టేట్స్ లో ప్రాంతీయ 'మెగా జాబ్ మేళా'ను ఎంపీ భరత్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. జాబ్ మేళా ఒక ప్రహసనంగా కాకుండా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేదిగా, వారి జీవితానికి ఒక భరోసా కల్పించేదిగా ఉండాలన్నారు. జాబ్ మేళా నిర్వహించడం, అభ్యర్థులను ఎంపిక చేసుకుని వారి పెర్ఫార్మెన్స్ బాగుండలేదనే అసంతృప్తితో ఒకటీ రెండు నెలలకే తొలగించడం కాకుండా , నైపుణ్యం కల్పించి స్తిరపడెలా బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఎంపిక చేసుకునే ముందే అభ్యర్థులకు కంపెనీ నిబంధనలు తెలియజేయడంతో పాటు, వారికి లాకింగ్ పీరియడ్ ఆరు నెలలు ఉండాలని సూచించారు. తగు శిక్షణ ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పిస్తే.. జాబ్ మేళా నిర్వహణకు ఒక సార్థకత ఏర్పడుతుందని ఎంపీ భరత్ అభిప్రాయపడ్డారు. ఈ జాబ్ మేళాకు ఒక్క తూర్పు గోదావరి జిల్లా నుంచే కాకుండా కాకినాడ, కోనసీమ, ఏలూరు తదితర జిల్లాల నుండి విశేష సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. కార్యక్రమంలో రుడా చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు, స్థానిక నాయకులు డాక్టర్ గూడూరి శ్రీనివాస్, అడపా శ్రీహరి, డీఆర్డీఏ పీడీ ఎన్వీపీఎస్ మూర్తి, ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ కే హరిశ్చంద్ర ప్రసాద్, డీఐసీ జీఎం బీ వెంకటేశ్వరరావు, ఏపీఎస్ఎస్డీసీ ఈడీ కే దినేష్ కుమార్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఎమ్ . కొండల రావు, ప్లేస్మెంట్ మేనేజర్ కిరణ్ బొబ్బిలి, తూర్పు, పశ్చిమ, కాకినాడ, కోనసీమ, ఏలూరు, జేడీఎం జిల్లాల స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ ఎం కొండలరావు, ఏ కృష్ణారెడ్డి, డీ హరిశేషు, పీ లక్ష్మణరావు, జీ సుధాకర్, పీ కిరణ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధి రావిపాటి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక మహిళా కారాగారంలోని సదుపాయాలను పరిశీలించిన సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : బుధవారం సాయంత్రం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి రాజమహేంద్రవరం ప్రత్యేక మహిళా కారాగారాన్ని సందర్శించి కారాగారంలోని సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఖైదీలతో మాట్లాడారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైన సహనంగా ఉండాలని, ఆవేశంలో చేసిన పనుల వల్ల తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని తెలిపారు. ఉచిత న్యాయ సేవలు పొందడం ఖైదీల హక్కు అని, ఖైదీల తరపున వాదించేందుకు న్యాయవాది లేని వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని, ఈ సేవలను అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఎలాంటి న్యాయ సహాయం అవసరమైనా పారా లీగల్ వాలంటీర్ల ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలన్నారు. అనంతరం 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.మాధురి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి. కె. ప్రత్యూష కుమారి పానల్ న్యాయవాదులు మరియు డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులతో మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఉచిత న్యాయ సహాయం అందిస్తున్న కోర్టు కేసుల వివరాలను, బెయిల్ పిటిషన్లు, అప్పీళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు, కేసులను సత్వరం పరిష్కరించేందుకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలని వివరించారు.

జిల్లా పరిషత్ హైస్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బుధవారం జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులుడి వి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థులు అనేక సైన్స్ ప్రయోగాలు చేసి చూపించారు. జి. శశిరేఖ కార్డు బోర్డు, వాటర్ బాటిల్స్ తో మూత్రపిండాలు నమూనా, తయారుచేసి పని చేసే విధానం వివరించడం జరిగింది. భార్గవ్ శ్రీ స్మాల్ టెలిస్కోప్ తయారు చేశాడు. లోవ కుమార్ మోడల్ శాటిలైట్ తయారుచేసి పని చేసే విధానం వివరించాడు. విద్యార్థులు ప్రయోగాలలో ప్రతిభ కనబరిచారు. సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు సిహెచ్ వి వి ఎస్ ఎన్ మూర్తి, శాంతి ప్రియ, ఏసు కుమారీలు విద్యార్థులకు తర్ఫీదునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ సిహెచ్ వీరబాబు, సి.హెచ్ శివకృష్ణ, బుజ్జియ్య,ఎం కొండబాబు, డి.ఆశా ప్రిస్కిల్లా, ఉదయ్ కుమార్, గంగాభవాని, ప్రసాద్ రెడ్డి, అప్పారావు ఉన్నారు.

సాయి రామకృష్ణ కుటుంబానికి పలువురు పరామర్శ

సామర్లకోట, మేజర్ న్యూస్ : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ మాతృ మూర్తి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని పలువురు సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు బుధవారం ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. చీడిగ గ్రామంలో సాయి రామకృష్ణ మరియు వారీ సోదరులను పరామర్శించి, సానుభూతి వ్యక్తం చేసిన వారిలో పట్టణ మునిసిపల్ కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు మన్యం చంద్ర రావు, సీనియర్ వైసీపీ నాయకులు కౌన్సిలర్, పాగా సురేష్, ఉపాధ్యాయ సంఘ నాయకులు పి.ఎన్.వి. ప్రసాద్, పాలపర్తి.కృష్ణారావు,ఆదిత్య సిబ్బంది తదితరులు పరామర్శించారు.

82,83,86, 89 పోలింగ్ కేంద్రాల పరిశీలన

- క్షేత్ర స్థాయిలో బిఎల్‌వోలు, సెక్టోరల్ అధికారులతో సమీక్ష
- ఓటర్లతో కలెక్టర్ మాధవీలత ముఖాముఖి
- పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఎన్నికల అధికారి కె. మాధవీలత

కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు నియోజక వర్గ స్థాయి లో ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం, గత ఎన్నికల్లో తక్కువ పోలింగ్ నమోదు అయిన పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటింగ్ శాతం పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి కె. మాధవీలత పేర్కొన్నారు. బుధవారం కొవ్వూరులో సంస్కృత కళాశాల, సంస్కృత ఉన్నత పాఠశాల, ఎస్ ఎ ఎన్ జెడ్పీ బాలికొన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆర్వో తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, కొవ్వూరు నియోజక వర్గంలో 2019 ఎన్నికల్లో 86.41 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు తెలిపారు. నియోజక వర్గ సగటు కంటే తక్కువ పోలింగ్ జరిగిన పి ఏస్ వారిగా వివరాలు మీకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువ గా నమోదు అయిన పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక స్వీప్ కార్య కలాపాలను చేపట్టాల్సి ఉందన్నారు. జిల్లాలో గత ఎన్నికల్లో నియోజక వర్గాల వారీగా తక్కువ ఓటు నమోదు చేసిన పి ఎస్ లను గుర్తించి, రాజకీయా పార్టీలతో కలిసి అక్కడ ప్రత్యేక ప్రచార కార్యక్రమాల ను చెప్పట్టాల్సి ఉందన్నారు. రాజ్యాంగ కల్పించిన ఓటు హక్కును వినియోగించు కునేందుకు ఓటర్లు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. అందులో భాగంగానే గత సార్వత్రిక ఎన్నికల్లో కొవ్వూరు నియోజక వర్గం పరిధిలోని పి ఎస్ లలో నియోజక వర్గం సగటు ఓటు నమోదు 86.41 శాతం కంటే తక్కువ నమోదు అయిన 69.12 శాతం 76.97 శాతం వరకు ఉన్న పోలింగ్ కేంద్రాల బి ఎల్ వోలతో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఆర్వో, ఈఆర్వో లు, సెక్టరల్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని అధ్యయనం చేసేందుకు పర్యటించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఓటర్లలో చైతన్యం తీసుకుని రావడం కోసం తగిన ప్రణాళికలు, కార్యచరణ సిద్ధం చెయ్యాలని ఆర్వోను ఆదేశించారు.

ఓటింగ్ శాతం పెరిగేలా బి ఎల్ వో లు ఇంటింటికి తిరిగి చైతన్యం తీసుకుని రావాలన్నారు. ఈవిఎమ్ మిషన్ లపై అవగాహన కల్పించడం, రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులను కలుపుకుని వెళ్ళి, ఓటింగ్ శాతం పెరిగేలా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటన సమయంలో పలువురు ఓటర్ల తో కలెక్టర్ ముఖాముఖి సంభాషణ చెయ్యడం జరిగింది. కలెక్టర్ వెంట కొవ్వూరు నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి , సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, తహసిల్దార్ కె. మస్తాన్, మునిసిపల్ కమీషనర్ బి. శ్రీకాంత్, బిఎల్వో లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ అటానమస్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్ కె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ అకడమిక్ గైడెన్స్ అధికారి డాక్టర్ సీ హెచ్ తులసి, తూర్పు గోదావరి జిల్లా ఫిషరీస్ అధికారి వి.కృష్ణా రావు ఏపీ ఫిష్ బ్రీడింగ్ కేంద్రం కడియం, డాక్టర్ కే సరళ ప్రిన్సిపల్ సైంటిస్ట్ సి టి ఆర్ ఐ, డాక్టర్ శ్రీనివాస్ హెడ్ ఆర్ అండ్ డి ఐ టి సి లిమిటెడ్ రాజమండ్రి వారు హాజరై విద్యార్థుల్లో వైజ్ఞానిక తృష్ణను పెంపొందించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కళాశాల కొత్త వెబ్సైట్ ను ప్రారంభించారు. అదే విధంగా కళాశాలలో 13 మంది అధ్యాపకులకు కళాశాల అంతర్గత పరిశోధనా ప్రాజెక్ట్ లను మంజూరు చేయడం జరిగింది. తరువాత కళాశా

ఛలో తాడేపల్లిగూడెం...

-తెలుగు జన విజయ కేతనం "జెండా" సభకు కుందుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

పెరవలి, మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 28వ తేదీ బుధవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గం పత్తిపాడు లో తెలుగు జన విజయకేతనం "జెండా" భారీ బహిరంగ సభకు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో పెరవలి మండలం తీపర్రు గ్రామం నుండి భారీ ర్యాలీగా బయలుదేరిన నిడదవోలు నియోజక వర్గ తెలుగుదేశం మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు కుందుల వీర వెంకట సత్యనారాయణ ఇటీవలే గుండెకు సంబంధించి స్టంట్ వేసుకోవడంతో విశ్రాంతిలో ఉండటంతో కుందల లేకుండానే కార్యకర్తలు ఈ సభకు తరలి వెళ్లారు.

కానూరులో ఘనంగా టైలర్స్ డే

- రెడీమేడ్ వస్త్రాలతో టైలర్స్‌కు ఉపాధి కరువు

పెరవలి, మేజర్ న్యూస్ : రెడీమేడ్ వస్త్రాల రాకతో టైలర్స్ కు ఉపాధి కరువు అవుతుందని పెరవలి మండల టైలర్స్ వాపోయారు ఫిబ్రవరి 28వ తేదీ టైలర్స్ డే సందర్భంగా పెరవలి మండలానికి చెందిన టైలర్ లందరూ పెరవలి మండలం కానూరులో సమావేశమై కుట్టు మిషన్ కనిపెట్టిన విలియం హెూవే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టైలర్స్ యూనియన్ నాయకులు ఈరోజు ప్రతి ఒక్క టైలర్ కు పండుగ రోజు అని 167 సంవత్సరాల క్రితం జర్మనీకి చెందిన విలియం హెూవే 1864 వ సంవత్సరం లో 11 నెలల కష్టపడి ఫిబ్రవరి 28వ తేదీన కుట్టు మిషన్ ను ప్రపంచానికి అంకితం చేశారని అప్పటినుండి ఫిబ్రవరి 28వ తేదీన టైలర్స్ డే జరుపుకుంటున్నాము అన్నారు. కానీ నేటి సమాజంలో మారుతున్న ఆధునిక మార్పులతో టైలర్స్ కు ఉపాధి కష్టంగా మారుతుందని రెడీమేడ్ మోజులో దర్జీ కళాకారులకు ఉపాధి కొరవవుతుందని ఏదో పండుగ రోజుల్లో కొద్దిగా పని కలిగి ఉన్న తర్వాత రోజుల్లో టైలర్స్ పని అంతంత మాత్రమే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం వారు టైలర్సును ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్యశ్రీ రూ.25 లక్షలకు పెంచిన జగన్ ను మళ్ళీ సీఎం చేయాలి

- 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రి స్థాయికి పెంచిన ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు

- నిడదవోలులో శ్రీనివాస్ నాయుడిని మళ్ళీ గెలిపించాలి

- వైకాపా జిల్లా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ అనుసూరి పద్మలత

రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పిస్తూ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు వైద్య సేవలు పొందే అవకాశం కల్పించిన జగన్ మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా చేయాలని నిడదవోలు మున్సిపల్ చైర్మన్ ఆదిబాబు కోరారు.బుధవారం నిడదవోలులో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి, సంక్షేమానికి పాటుపడుతున్న నిడదవోలు ఎమ్మెల్యే స్థానిక 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రి స్థాయి పెంచారనికి,ప్రజల కోసం పనిచేస్తున్న శ్రీనివాస నాయుడిని మళ్ళీ గెలిపించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగం తూర్పుగోదావరిజిల్లా అధ్యక్షురాలు డాక్టర్ అనుసూరి పద్మలత

కోరారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ అనుసూరి పద్మలత రోగులకు స్వయంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ పద్మలత మాట్లాడుతూ ఆరోగ్య పరంగా అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ, ఎటువంటి అనారోగ్యం రాకుండా ముందస్తు వైద్య పరీక్షలు కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని చెప్పారు.మీ ఇంటి వద్దకే ఆరోగ్య కార్యకర్తలు వచ్చి ముందస్తు పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఆరోగ్యం కాపాడుకోవాలంటే మహిళలు చోడిజావ,తాజా పండ్లు, కూరగాయలు, పాలు పెరుగు, ఆకుకూరలు తీసుకోవాలని డాక్టర్ అనుసూరి పద్మలత సూచించారు.కేన్సర్ రాకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని, కేన్సర్ రాకుండా హ్యూమన్ పాపిలోమా వాక్సిన్ వేయించుకోవాలని, రుతుక్రమం సమస్యలు, తెల్లబట్ట,ఎర్రబట్ట సమస్యలు వచ్చిన వెంటనే వైద్యుని సంప్రదించాలని కోరారు. పిల్లల ఆరోగ్యం కోసం ముందస్తుగా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న జగన్ మోహన్ రెడ్డినిగుండెల్లో పెట్టుకుని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని డాక్టర్ అనుసూరి పద్మలత కోరారు.ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కొవ్వూరు డివిజన్ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్.ఓ. జె.సంధ్య,కౌన్సిలర్లు ఎం.నాగమణి,ఎస్.కె.షకీల, సి.హెచ్. శారదా దేవి,వైకాపావార్డుఇన్చార్జి పాలకిరణ్,నాయకులు ఎం.వి.వి .సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనసేన-టీడీపీ ఉమ్మడి భారీ బహిరంగ సభకు తరలి వెళ్లిన జనసేన తెదేపా శ్రేణులు

- కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన బూరుగుపల్లి శేషారావు

పెరవలి, మేజర్ న్యూస్ : "తెలుగు జన విజయ కేతనం జెండా" - ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుకు అండా దండ పేరుతో జనసేన తెలుగుదేశం పార్టీల సంయుక్తంగా ప్రత్తిపాడు సమీపంలో తాడేపల్లిగూడెం హైవే వద్ద ఫిబ్రవరి 28వ తేదీ బుధవారం నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు పెరవలి మండలానికి చెందిన అన్ని గ్రామాలకు చెందిన జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా తరలి వెళ్లారు. తెదేపా జనసేన పార్టీలకు చెందిన కార్యకర్తలను మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ నిడదవోలు నియోజకవర్గం ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు ముందుండి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పెరవలి మండలంలోని ప్రతి వాహనం తాడేపల్లిగూడెం వైపు పరుగులు తీసింది అని చెప్పవచ్చు బైక్ ర్యాలీలతో ఆటో ర్యాలీలతో బస్సు ర్యాలీలతో కార్ల ర్యాలీలతో పెరవలి సెంటర్ హెూరెత్తింది. పెరవలి మండల కార్యకర్తలు నాయకులతో పాటు తూర్పుగోదావరి జిల్లా అమలాపురం నుండి కొత్తపేట నుండి ఇతర అనేక నియోజకవర్గాల నుండి పెరవలి మీదుగా వేలాది వాహనాలు తాడేపల్లిగూడెం సభకు వెళుతుండటంతో పెరవలి జాతీయ రహదారిపై అభయాంజనేయ స్వామి ఆలయం సెంటర్ వద్ద భారీగా ట్రాఫిక్కు రద్దీ నెలకొంది. తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ భారీ బహిరంగ సభకు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీగా తరలివెళ్లిన నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల ర్యాలీని తెలుగుదేశం పార్టీ నిడదవోలు నియోజకవర్గం ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే బురుగుపల్లి శేషారావు జెండా ఊపి ప్రారంభించారు. కార్యకర్తలు స్వచ్ఛందంగా జండాలతో అలంకరించిన తమ సొంత వాహనాలతో ఈ సభకు భారీగా తరలి వెళ్లారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజు పర్యవేక్షణలో సివి రామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా సైన్స్ సంబరాలు నిర్వహించడం జరిగింది. ముందుగా సివి రామన్ చిత్రపటానికి పూలమాల అలంకరణ చేశారు. రాజు మాట్లాడుతూ సివి రామన్ జీవిత చరిత్ర మరియు రామన్ ఎఫెక్ట్ గురించి వివరించారు. బహుమతి ప్రధానోత్సవం సందర్భంగా సీనియర్ సైన్స్ టీచర్ ఏ ఎల్ వి కుమారి మాట్లాడుతూ దేశ ప్రగతి సైన్స్ తోనే సాధ్యమని, టెక్నాలజీని సరైన రీతిలో ఉపయోగి ంచుకోవాలని, ప్రతి విద్యార్థి సివి రామన్ను చూసి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలని ఆకాంక్షించారు. మరొక సైన్స్ ఉపాధ్యాయులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థిని విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని, ప్రపంచంలో జరిగే మార్పులకు సైన్సే కారణమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి గోవిందు, కె అరుణ, కె వి వి సత్యనారాయణ, పి బ్రహ్మానందం, జి శంకర్, బి శ్రీలక్ష్మి, జి బేబీరాణి, పి శ్రీదేవి తదితరులు పాల్గొని, ప్రసంగించి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

వేడిగా కోట కౌన్సిల్ సమావేశం...

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం వాడిగా వేడిగా జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తొలుత జీరో అవర్ కావాలని సభ్యులు కరణం రాజ్ కుమార్, రెడ్డం సునీత లు పట్టుబట్టారు. తమ వార్డులో సమస్యలు పరిస్కారం కావడంలేదని ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై చైర్ పర్సన్ అరుణ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులు ఫిర్యాదు చేసిన సమస్యలపై పట్టించుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం అజెండాలో 1,7,20అంశాలను వాయిదా వేసి మిగిలిన అంశాల ను చర్చించి ఆమోదించారు. అజెండాలో పలు అంశాలపై సభ్యులు నేతల హరిబాబు,పిల్లాడి సత్యవతి, పితాని కృష్ణ, పిట్టా సత్యనారా యణ, సేపేని సురేష్ తదితరులు పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీనిపై వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజస్ మాట్లాడుతూ అధికారులు సభ్యులకు పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. అంతకు ముందు నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులు మన్యం చంద్రరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు కో ఆప్షన్ పదవి ఇచ్చిన నియోజకవర్గ ఇంచార్జ్ దవులూరి దొరబాబు కు ధన్యవాదాలు తెలియచేశారు. సమావేశంలోకౌన్సిలర్లు, పాల్గొన్నారు.

సివి.రామన్ స్ఫూర్తితో నూతన ఆవిష్కరణలు చేయాలి

- ఒమ్మి రఘురామ్

జగ్గంపేట,మేజర్న్యూస్ : నేషనల్ సైన్స్ డే సందర్భంగా జగ్గంపేట వివేకానంద విద్యాసంస్థల్లో ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ సర్ సి వీ రామన్ స్ఫూర్తితో విద్యార్థులు సైన్స్ మీద మక్కువ పెంచుకొని నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు.1928 ఫిబ్రవరి 28న సీవీ రామన్ 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్నట్లు ప్రకటించారని, ఈ ఆవిష్కరణకు 1930లో సైన్స్‌లో రామన్‌కు నోబెల్ బహుమతి లభించిందని వివరించారు.ఫిబ్రవరి 28 దేశానికి చాలా ప్రత్యేకమైన రోజని భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ గౌరవార్థంగా ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడానికి ప్రాథమిక లక్ష్యం దేశంలోని విద్యార్థులను సైన్స్ రంగంలో కొత్త ప్రయోగాలకు ప్రేరేపిం చడానికి,అంతే కాక వారిని సైన్స్ వైపు ఆకర్షించడానికి, వైజ్ఞానిక విజయాలపై వారికి అవగాహన కల్పించడానికి ఈ వేడుకలు జరుపుతారన్నారు. ఈ వేడుకల్లో తొలుత సి వి రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థినీ విద్యార్థులు పలు సైన్స్ ప్రయోగాలు చేసి చూపించారు. పలు చార్టులు, సైన్స్ మోడల్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నిర్వహించిన మహా కాళేశ్వరుడు వారి కళ్యాణం

- ఓంకార నాదంతో మారుమోగిన ఇర్రిపాక

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఈనెల 26 నుండి మార్చి 7వ తేదీ వరకు జ్యోతుల నెహ్రూ కుటుంబం ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి పార్థివ మహా రుద్రాభిషేకం 28వ తేదీ బుధ వారం 3వ రోజు విగ్నేశ్వర పూజ, పరిషత్ పంచగవ్య ప్రాసన, ర గోపూజ, మహా వ్యాసము రుద్రాభిషేకము, బిల్వార్చన, కుంకుమార్చన, నారాయణ ఆవాహనం, వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ మణి, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు పీటలపై కూర్చుని మహా కాళేశ్వరుడు వారి కళ్యాణం నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలకు పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు శ్రీ సదనం పీఠాధిపతి శ్రీ పర శివానంద భారతి స్వామీజీ, అఖిలభారత విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ చక్రపీఠం పీఠాధిపతులు శ్రీ వై లోకనాథ్ శర్మ హాజరై మహా రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. వేలాదిగా భక్తులు పాల్గొని తమ స్వహస్తాలతో కోటిపార్థివలింగాలకు అభిషేకం నిర్వహించారు. పులిహెూర, చక్కర పొంగలి, దద్దోజనం ప్రసాదం భక్తులందరికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ ఇటువంటి రుద్రాభిషేకం ఎప్పుడో పురాణాల్లో వింటమే తప్ప కనులారా చూసింది లేదని అటువంటి మహత్తర కార్యక్రమాన్ని ఈ ప్రాంతంలో నిర్వహిస్తున్న జ్యోతుల నెహ్రూకి ఆ శివుడే ఆయనకు తోడుగా ఈ మహా సంకల్పానికి నాంది పలికారని అన్నారు. జ్యోతి స్వరూపమే శివుడని ఆ శివ పరమాత్ముడే జ్యోతుల వారితో ఈ రుద్రాభిషేకం నిర్వహించుకుంటున్నారని ఈ కార్యక్రమం తర్వాత ఈ క్షేత్రం మరింత పవిత్రతకు నెలవు అయ్యి భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే మహాక్షేత్రంగా మారుతుందని అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాదిగా భక్తులు వచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి భక్తజనం ఇచ్చేశారు.

పాల సేకరణ సిద్ధం చేసిన జంబుపట్నం "బి ఎమ్ సీ యూ"

- బుధవారం రాత్రికి ట్రైల్ రన్ పూర్తి చెయ్యాలి

- జేసి తేజ్ భరత్

కోరుకొండ, మేజర్ న్యూస్ : జంబూపట్నం బల్క్ మిల్క్ యూనిట్ ద్వారా పాల శీతలీకరణ కోసం 46 జగనన్న పాల సేకరణ కేంద్రాలు ద్వారా సేకరణ కోసం గ్రామ సభలు నిర్వహించి తీర్మానం చెయ్యడం జరిగిందనీ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ తెలియచేశారు. బుధవారం సాయంత్రం కోరుకొండ మండలం జంబూపట్నం గ్రామంలో ఏర్పాటు చేసిన "బీ.ఎమ్.సీ.యూ" నీ పరిశీలించారు. ఈ సందర్భంగా జేసి ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ , మార్చి ఒకటీ నుంచి జంభూపట్నం - బీ.ఎమ్.సి.యూ పూర్తి స్థాయిలో అందుబాటు లోకి తీసుకుని రావడం జరుగుతోందనీ అన్నారు. గుజరాత్ నుంచి పాల శీతలీకరణ కేంద్రనికి చెందిన పరికరాలు చేరాయని, సాంకేతిక బృందం ఆధ్వర్యంలో సంభందిత మిషనరీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రైల్ రన్ పూర్తి చెయ్యాలని ఆదేశించారు. జంబూ పట్నం పరిధిలో 46 జగనన్న పాల వెల్లువ సేకరణ కేంద్రాలను గుర్తించడం, ఆ మేరకు తీర్మానాలు చేసి అనుసంధానం చేసినట్లు తెలిపారు. జిల్లాలో పాడి రైతుల నుంచి పాల సేకరణ ప్రక్రియ వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాజమండ్రీ డివిజన్ పరిధిలో మరిన్ని బి ఎమ్ సీ యూ లని రానున్న రోజుల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందనీ అన్నారు. ఈ బీ ఎమ్ సీ యూ పరిదిలో 46 జగనన్న పాల వెల్లువ కేంద్రాల ద్వారా పాలసేకరణ చేపట్టడం జరుగుతుందనీ అన్నారు. తొలి దశలో 5 వేల లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా చేసుకుని కార్యచరణ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఒకొక్క కేంద్రం ద్వారా రోజుకి 160 లీటర్ల పాలు సేకరణ ఉదయం 80 లీటర్లు, సాయంత్రము 80 లీటర్లు లక్ష్యం సాధించేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తేజ్ భరత్ పేర్కొన్నారు. బల్క్ మిల్క్ యూనిట్ ఏర్పాటు చేసే సాంకేతిక బృందం ఆద్వర్యంలో మిషనరీ ఏర్పాటు ను పర్యవేక్షణ బాధ్యతలను మండల స్థాయి అధికారులు వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఏస్ జి టి సత్య గోవింద్, ఎపి ఎస్ పిడిసీఎల్ ఏస్ ఈ టి వి యస్ ఎన్ మూర్తి, కోరుకొండ ఎంపీడీవో హేమ సుందర్, ఇతర అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

మార్చి ఒకటీ నుంచి అందుబాటులోకి రానున్న భూపాలపట్నం బిఎమ్‌సీయూ

- జేసి తేజ్ భరత్

రాజానగరం, మేజర్ న్యూస్ : భూపాల పట్నం బల్క్ మిల్క్ యూనిట్ ద్వారా శీతలీకరణ కోసం 46 జగనన్న పాల సేకరణ కేంద్రాలు అనుసంధానం చేస్తూ గ్రామ సభలు ద్వారా తీర్మానం చెయ్యడం జరిగిందనీ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ తెలియ చేశారు. బుధవారం సాయంత్రం రాజానగరం మండలం భూపాల పట్నం గ్రామంలో ఏర్పాటు చేయనున్న "బీ ఎమ్ సీ యూ" నీ పరిశీలించారు. ఈ సందర్భంగా జేసి తేజ్ భరత్ మాట్లాడుతూ , మార్చి ఒకటీ నుంచి భూపాలపట్నం బీ ఎమ్ సీ యూ పూర్తి స్థాయిలో అందుబాటు లోకి తిసుకుని రావాలన్నారు. గుజరాత్ నుంచి పాల శీతలీకరణ కేంద్రనికి చెందిన పరికరాలు చేరాయని, వాటినీ ఈరోజు రాత్రికి మిషనరీ ఏర్పాటు చేసి, రేపు ట్రైల్ రన్ పూర్తి చెయ్యాలని ఆదేశించారు. జిల్లాలో అమూల్ పాల సేకరణ కేంద్రాలు ద్వారా పాడి రైతుల నుంచి సరైన మద్దతు ధరను అందిస్తూ పాల సేకరణ ప్రక్రియ వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. జగనన్న పాల వెల్లువ అమూల్ కేంద్రాల ద్వారా పాలసేకరణ చేపట్టడం జరుగుతోందనీ అన్నారు. ప్రస్తుతం సుమారు 5 వేల లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా చేసుకుని కార్యచరణ అమలు చెయ్యాలని అధికారులని ఆదేశించారు. తొలిదశలో ఒకొక్క కేంద్రం ద్వారా రోజుకి 160 లీటర్ల పాలు సేకరణ లక్ష్యం సాధించేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తేజ్ భరత్ పేర్కొన్నారు. బల్క్ మిల్క్ యూనిట్ ఏర్పాటు చేసే సాంకేతిక బృందం ఆద్వర్యంలో మిషనరీ ఏర్పాటు ను పర్యవేక్షణ బాధ్యతలను మండల స్థాయి అధికారులు వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఏస్ జి టి సత్య గోవింద్, ఎపి ఎస్ పిడిసీఎల్ ఏస్ ఈ టి వి యస్ ఎన్ మూర్తి, రాజానగరం ఎంపీడీవో జి ఏ కే ఎన్ వి జ్యోతిర్మయి, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

పిల్లలను ఆప్యాయతతో ఆదరించి ఆటపాటలు నేర్పించి విద్యను అందిస్తున్న అంగన్వాడీల సేవలు మరువలేనివి

-పేదవారి పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించే దిశగా జగన్మోహన్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తున్నారు

-మంత్రి వేణుగోపాలకృష్ణ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సాక్షాత్తు దైవంతో సమానమైన పిల్లలను ఆదరించి, వారిని సంరక్షిస్తూ వారి ఎదుగుదలకు దోహదపడే అంగన్వాడి టీచర్లు, సహాయకులు అందచేసే సేవలు మరువలేనివని జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ కోర్దినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ధవలేశ్వరం జక్కంపూడి సీతారత్నం మెమోరియల్ హాల్ లో నిర్వహించిన అంగన్వాడి ఆశా వర్కర్ల ఆత్మీయ సమావేశానికి మంత్రి వేణుగోపాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణు గోపాలకృష్ణ మాట్లాడుతూ పిల్లలు దేవునితో సమానమని బాల్య దశలో ఉన్న అటువంటి పిల్లలను సాకి వారు మంచి పౌరులుగా, ఆరోగ్య పరంగా ఎదుగుదలకు తోడ్పడే పౌష్టికాహారం అందించడం తోపాటు ఆటపాటలను నేర్పించి వారికి మార్గదర్శకులుగా ఉన్న మీ సేవలు వెలకట్టలేనివన్నారు. ఒకరిద్దరు పిల్లలను పెంచడంలో నానా అవస్థలు పడే తల్లు లున్న ప్రస్తుత సమాజంలో మీరు బాల్య దశలో ఉన్న అనేక మంది పిల్లలను సంరక్షించి , వారికీ సేవలు అందించడం హర్షించ దగ్గ విషయం అన్నారు. అమ్మను మించిన దైవం లేదని అటువంటి పాత్రను పోషిస్తున్న మీరందరూ ధన్యులని మంత్రి పేర్కొన్నారు. పేదరికంలో పుట్టిన బిడ్డ కూలిగానే జీవించాలనే విధానానికి స్వస్తి పలికి వారు ఉన్నత చదువులను అభ్యసించే దిశగా సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి అత్యంత ప్రోత్సాహాన్ని అందిస్తున్నారన్నారు. అందులో భాగంగానే అమ్మ ఒడి, ఫీజు రియంబర్స్మెంట్, విద్యా కానుక, జగనన్న వసతి దీవెన,విద్యాదీవెన, విదేశీ విద్యా విధానాన్ని అమలు చేస్తూ పేద విద్యార్థులు సమాజంలో గౌరవంగా బ్రతికే విధంగా అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తూ ఆర్థిక భరోసానందిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. గర్భస్థ శిశువు నుండి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు పేదవారి పిల్లల కొరకు పోషక విలువలతో కూడిన జగనన్న సంపూర్ణ ఆహారం ప్లస్ ను అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నక్కా రాజబాబు, దంతంశెట్టి చినవీర భద్రయ్య, పెయ్యల రాజేష్, తలారి వరప్రసాద్,అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హెూదా ఇచ్చేది కాంగ్రెస్సే

- ఇందిరమ్మ అభయం కింద 5000 అందిస్తాం

- డిసిసి ప్రెసిడెంట్ అరిగెల అరుణ కుమారి

పెరవలి, మేజర్ న్యూస్ : ఈ నెల 26 న అనంతపురంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర పునర్నిర్మాన సభ విజయవంతంగా జరిగిందని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి అన్నారు. ఫిబ్రవరి 28వ తేదీ బుధవారం ముక్కామలలోని ఆమె స్వగృహంలో మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ అనంతపురం సభకు అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ యే అని ఆయన తెలిపారు అన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి రాగానే ప్రతి పేద కుటుంబానికి లిఇందిరమ్మ అభయం లిఅనే పథకం ద్వారా నెలకు 5000 చొప్పున అందిస్తామని అయన ప్రకటించారు అని అనంతపురం సభ లో పాల్గొన్న తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి అరిగెల అరుణ కుమారి తెలియచేసారు. కాంగ్రెస్ మాట ఇస్తే నిలబెట్టుకుంటుంది,అని జాతీయ ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ పార్టీ పెట్టిన పథకమే అని అది ఈ రోజు ఇంతో మందికి ఉపాధి ఇస్తుంది అని ఆమె తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ను గెలిపించాలని ఆమె కోరారు.

దళితులకు సమన్యాయం జరగాలి

- దళిత సంక్షేమ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టా జానకీ రామారావు

సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రస్తుత రాజకీయాల్లో దళి తులను రాజ్యాధికార దిశగా అడుగులు వేసేందుకు రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ లు ముందుకి రావడం లేదని దళిత సంక్షేమ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టా జానకీ రామారావు పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన లక్ష్యంగా దళిత సంక్షేమ సేనను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మంగళవారం సామర్లకోట లో ఆయన మీడియాతో మాట్లాడుతూ దళిత సంక్షేమ సేనకు ఎటువంటి మచ్చ లేకుండా రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవడానికి ఎస్సీలలో వున్న అన్ని కులాలను కలుపుకుని పోరాటం సాగించిడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో ఏ పార్టీ అధ